# ఒక 'డాక్టర్' చెప్పిన కొన్ని 'డాక్టర్‌కథలు'

## పెద్దింటి రామమూర్తి-లక్ష్మణ్

సుబ్బారావు మొత్తం మీద డాక్టర్ సుబ్బారావని పించుకున్నాడు. డాక్టరన్న వాడికి ఓపికన్నది చాలా ముఖ్యమన్న సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మినవాడు. అందుకే ఏడేండ్ల చదువు రాముడి వనవాసంలా పద్నాలుగేళ్లు చదివాడని ప్రతి పక్షాలవారు ఆరోపిస్తూ వుంటారు.

అతను చూస్తుండగానే కొత్త విద్యార్థులు పుట్టడం తన కళ్లముందే డాక్టర్లయి వెళ్లి పోవటం చూశాడు. తను రెండో సంవత్సరం చదువుతున్నప్పుడు మొదటి సంవత్సరపు కుర్రాళ్లను "బాగున్నావా తమ్ముడూ?" అని పలకరించేవాడు. ఆ తరువాత సుబ్బారావు ఆ తమ్ముళ్ళు ఒకే క్లాసులో కూర్చుని పాఠాలు వినే స్థితికి వచ్చినప్పుడు "హలో బ్రదర్" అనటం అలవాటు చేసుకున్నాడు. వాళ్ళు తనను దాటి వెళ్లిపోయినప్పుడు గౌరవంగా "గురువు గారూ" అనేవాడు.

"అనాటమీ"లో "ఎనాటమీ" కావాలని వాదించి అక్కడే వుండిపోయాను కాని లేకుంటే ఈపాటికి సూపరింటెండెంటుగా వుండవలసిన వాడిని!" అంటూంటాడు సుబ్బారావు.

అసలు సుబ్బారావు డాక్టరయ్యేవాడు కాదు కాని వినుకొండలో విక్రమార్కుడిలా రోజుకో శవాన్ని భుజంమీద వేసుకుని లాబ్‌లో తిరిగే స్టూడెంటు ఓక శాల్తీ వుండేదని చెప్పుకునేవారు. కొందరంటే — సుబ్బారావు మరే వాళ్ళయి పోతూంటే — చివరకు ఏవరు ప్రొఫెసరో ఏవరు విద్యార్థో తెలియకుండా పోతున్నదని ప్రొఫెసరుగారే సెంటికేటులో గట్టిగా వాదించి బయటకు నెట్టారని మరో వదంతి!

ఏమైతేనేం ఓ శుభముహూర్తాన మెయిన్ రోడ్డులో డాక్టర్ సుబ్బారావు ఎం. బి. బి. యస్. అన్న బోర్డు ప్రత్యక్షమైంది! పొద్దున్న ఎనిమిది గంటలనుంచి డిస్పెన్సరీలోనే కూర్చున్నాడు సుబ్బారావు. ఎవరైనా వస్తే తను లేకుంటే బావుండదని భోజనంకూడా అక్కడకే తెప్పించుకున్నాడు.

సాయంత్రమవుతూండగా ఒకాయన వచ్చారు.

నవ్వును మొహం నిండా పులుముకున్నాడు.

'రండి రండి' ఆహ్వానించాడు.

'ఇక్కడదాక వచ్చిన వాడిని లోపలకు రానా' అన్నాడాయన విసురుగా.

చురుక్కుమంది సుబ్బారావుకు. అయినా పట్టించుకోలేదు.

'బాగున్నారా?' సహజ ధోరణిలో అడిగాడు.

'బాగుందయ్యా ప్రశ్న. బాగుంటే ఇక్కడికెందుకొస్తాను?' కస్సుమన్నాడు.

నాలుక కట్టుకున్నాడు సుబ్బారావు.

'ఏమిటి హాంబ్లో?' నెమ్మదిగా అడిగాడు.

'అదినేనుచెప్పాలిసుంటేసీడాక్టర్లెందుకు?'

సుబ్బారావుకు సహనం సన్నగిల్లింది. వచ్చినప్పటి నుంచి తనమీద అయినదానికి కాని దానికి విరుచుకు పడుతున్నాడు.

'ఎందుకంటి అలా విసురుతుంటారు. నేనేమన్నానని?' గట్టిగానే అన్నాడు సుబ్బారావు.

ఒక్కమారు అంతెత్తు ఎగిరిపడ్డాడు వచ్చినాయన.

బయట బోర్డు పెట్టి రోజన్నా కాలేదు. అప్పుడే కళ్ళు నెత్తికెక్కాయన్నమాట. "ఈ వీధిలో నీ ప్రాక్టీస్ ఎలా నడుస్తుందో నేనూ చూస్తాను." అంటూ చరచరా వెళ్లిపోయాడు!

సుబ్బారావుకు మతి పోయినంత పనైంది. ఆయన ముక్కూ మొహం కూడా తెలియదే...! ఎందుకలా విరుచుకు పడ్డాడో. ఆ ప్రశ్నకు జవాబు తర్వాత స్నేహితులు చెప్పేదాక తెలియలేదు సుబ్బారావుకు...

ఆ వచ్చినాయన ఆ వీధిలోనే పనిచేస్తున్న మరో డాక్టరట!! ఆ వీధిలో మకుటంలేని మహారాజుగా వెలుగుతున్న ఆయనకు పోటీగా మరొకరొచ్చారని–వెళ్ళగక్కిన అక్కసు అది. కాని ఆ ముసలి డాక్టరు అంతటితో వదలలేదు. తన దగ్గరకు ఓ రహస్య జబ్బు ట్రీట్‌మెంటుకై వచ్చే ఓ మున్సిపల్ కౌన్సిలరును పట్టుకొని ఆ వీధి చివరన వుండే 'పెంట కుండీ'ని సుబ్బారావు ఇంటి యెదుట వేయించాడు. దాంతో ఆగాలి, పీర్చి పీర్చి డాక్టరే రోగిగా మారుతాడని అతగాడి ప్లాను. రోజులు గడుస్తున్నాయి. రోగులు వచ్చి వెళుతున్నారు. కాని అదేం ప్రారబ్ధమోగాని అతని సంపాదన మాత్రం అంతంతగానే వుంది.

దిగులుపడ్డ స్నేహితుడికి సలహా ఇచ్చాడు మరో స్నేహితుడు. 'డాక్టరుగా బోర్డు కట్టే ముందు, పూర్వకాలం రాజకుమారుడిలా లోకం చుట్టి జ్ఞానం సంపాదించాలి. అందుకని నువ్వుకూడా నాలుగూర్లు తిరిగి ఆవూరి పెద్ద డాక్టర్లు అంత వాళ్లెలా అయ్యారో తెలుసుకో! పో' అన్నాడు.

ఇది బాగానే వుందనిపించింది సుబ్బారావుకు. 'అయితే ఒక్కటి మాత్రం గుర్తుంచుకో' అన్నాడు.

'ఏమిట'న్నట్లు చూసాడు.

'ఏదన్నా హోటలుకు వెళ్లి ఫలానా తినుబండారం చాలా బావుంది. ఎలా తయారు చేసారని అడుగు. చస్తే చెప్పరు వాళ్ళు. అలాగే ఇదికూడా. నువ్వు డాక్టరన్న విషయం బయట ఎక్కడా తెలియకూడదు.'

'సరే'నన్నట్లుగా తలూపాడు సుబ్బారావు.

* * *

ఆ వూర్లో ఆ డాక్టరు పేరుమోసినాయన. ప్రస్తుతం ఆయన కన్సల్టింగ్ రూములో వున్నా సుబ్బారావు.

'మీ పేరు?'

చెప్పాడు.

'ఏమిటి రోగం?'

'జబ్బుని అడగ కూడదూ' పళ్ళు నూరుకున్నాడు సుబ్బారావు లోలోనే...

'దగ్గు' అన్నాడు కొంచెం దగ్గి కుర్చీలో అటు ఇటు కదిలి...

'దగ్గే?' నన్నాడు ఆయన షాక్ తిన్నట్లు.

'అహా దగ్గే...' నన్నాడు సుబ్బారావు కాదనగలవా? అన్నట్లు!

'ఒకసారి దగ్గి చూపించండి' అన్నాడు అపనమ్మకంగా డాక్టర్.

దగ్గాడు సుబ్బారావు...

'అలా కాదు. ఫ్రీగా'

అయిదునిముషాలపాటు అనర్గళంగా దగ్గాడు సుబ్బారావు.

(29 వ పేజీ చూడండి)




(16 వ పేజీ తరువాయి)

'ఇక చాలు. ఎప్పటినుంచి దగ్గు?'

'మొన్నటి నుంచి'

'మరి మొన్ననే ఎందుకు రాలేదు?'

'పనివల్ల కుదరలేదు సార్'

'నిన్నెందుకు రాలేదు?'

ఈయన లాయరు కావాల్సినవాడు తప్పి డాక్టరయ్యాడనుకున్నాడు. ఏమీ జవాబివ్వ లేదు సుబ్బారావు.

'పని ఎక్కువా? ఆరోగ్యం ఎక్కువా?' గద్దించాడు.

'రెండోదే డాక్టర్' ఒప్పేసుకున్నాడు సుబ్బారావు.

హూఁ అంటూ ఒకసారి హుంకరించి ప్రిస్క్రిప్షన్ రాసాడాయన.

చెయ్యి చాపాడు సుబ్బారావు.

'ముందు కన్సల్టేషన్ ఫీ ఇవ్వండి. అప్పుడే ఇది ఇస్తాను' ఖచ్చితంగా అన్నాడు.

'ఇచ్చెయ్యండి. మీరు అశ్రద్ధ చేసారని డాక్టరు గారికి కోపం వచ్చింది. ఆయన తల్చు కుంటే ఇంకెక్కడా మందు పుట్టకుండా చేయగలరు' అంటూ జడిపించాడు పక్కనున్న కాంపౌండరు.

ఇది డాక్టరుగిరీనో దాదా గిరీయో అర్థం కాలేదు సుబ్బారావుకు. క్షణంలోనే గ్రహించింది అతని మనసు. ఈ ఫూరిలో ఈ డాక్టరు ఇంత పెద్దవాడు ఎలా అయ్యాడో!

* * *

''మెడికల్ ఫిట్‌నెస్'' సర్టిఫికేట్లు ఇచ్చే వాడు ఎలా డబ్బులు గుంజుతారో భాగాతెలుసు సుబ్బారావుకు. అయినా అదిరూడా ఓ మారు చూసొద్దామని డాక్టర్ దూర్వాసరావు దగ్గర కెళ్లాడు.

చిన్న సైజు బంగళా అది.

అక్కడ చాలామంది వున్నారు. కొందరు విద్యార్థులు. కొందరు అప్పుడే ఉద్యోగంలో చేరబోతున్నవారు. అందరూ పాతికేళ్ల లోపు వారే.

ఓ గంటసేపు కాచుకున్నాక సుబ్బారావుకు పిలుపొచ్చింది.

'నీ పేరు?'

ఏకవచన ప్రయోగానికి కోపం వచ్చింది సుబ్బారావుకు. తమాయించుకున్నాడు. పేరు చెప్పాడు.

'హైట్?'

'ఐదు, ఐదు'

'వెడల్పు?'

పరీక్షించేది తననా సిడినా పిచ్చాసుపత్రో [illegible] పడ్డాడు.

'ఛెస్టు ఛాతీ ఎంత?' గద్దించాడు.

'ముప్పయి ఆరు'

'బరువెంత?' మరో పిడుగు

'నూట పాతిక' అక్కసుగా అన్నాడు.

'పౌన్లా? కేజీలా?'

'కేజీలని వ్రాసుకోండి' ఒళ్లు మండి అన్నాడు.

షాక్ తిన్నట్లు చూసాడు. ఇలాంటి పెడ సరపు మనిషిని ఎక్కడా తనసర్వీసులో చూడ లేదు దూర్వాసుడు.

కళ్లలోకి బేటరీ వేసి చూసి పెదవి విరిచాడు. 'లాభంలేదు. యూ ఆర్ అన్‌ఫిట్'

ఎందుకు?

'కలర్ బ్లయిండ్ వుంది'

సుబ్బారావుకు ఒళ్లు కుతకుతలాడింది. ఇలా లేనిపోనివి అంటగడతాడా?

అక్కడే వున్న కాంపౌండరు (బొకరనొచ్చు)

చెవిలో గుసగుసలాడుతున్నాడు.

'ఓ యాభై ఇచ్చేయండి. డాక్టరుగారు మీ కేసులేదని వ్రాసిచ్చేస్తారు.'

'ఏం వ్రాసి నాకళ్ళు బాగులేదన్నారు ?'

'మీ కేం చెబితే తెలుస్తుంది ?' విసురుగా లన్నాడు అతను.

'ఎందుకు తెలియదు ? నేనూ డాక్టర్నే' అన్నాడు ఓపిక నశించిన సుబ్బారావు. దూర్వాసుడు, కాంపౌండరూ కళ్లు తేలవేసారు. వాళ్ల మొహాలు రంగులు తిరగడం చూడకుండనే లేచివచ్చేసాడు సుబ్బారావు.

* * *

అయితే ఈ యాత్రలో సుబ్బారావు మంచి డాక్టర్లను కూడా చూడకపోలేదు. వచ్చిన వారిని సానుభూతితో పలకరించి అర్థం చేసుకొని మందులిచ్చి పంపే వాళ్లున్నారు. వాళ్ల కూడా మంచి పేరును, ధనాన్ని ఆర్జిస్తున్నారు. కానీ దేశంలో వీరి శాతం తక్కువగా వుందని సుబ్బారావు వాదం.

కొన్ని పట్టణాలలో డాక్టర్లు డిస్పెన్సరీతో బాటుగా ఒక మెడికల్ షాపును కూడా నడపడం కద్దు. సాధారణంగా ఆ డాక్టర్లు ఆ షాపులో దొరికే మందులే వ్రాస్తూంటారని లేక ఆ షాపులోనే కొనమని సలహా ఇస్తుంటారని ప్రజలలో ఒక అభిప్రాయం వుంది. అలాంటివి సుబ్బారావుకు కూడా బాగా తెలుసు కాని సుబ్బారావు తనెళ్లిన ఓ వూరిలో విచిత్రమైన వార్త విన్నాడు.

డాక్టరు కుటిలేశ్వరరావు మందులు వ్రాసివ్వటమే గాకుండా తక్కువ ధరలకు ఆ మందులు కూడా ఆయనే ఇచ్చేస్తున్నారట. ఈయనగారు ఆ వూరిలో అంత మంచి పేరు సంపాదించడంలో ఆశ్చర్యమేమీలేదు అనుకున్నాడు సుబ్బారావు. కాని ఆశ్చర్యపడ్డ విషయమల్లా మందులు తక్కువ ధరకు ఎలా ఇస్తున్నాడని.

మున్న రోగిగా మారి కుటిలేశ్వరరావును కలిసాడు. ఆయన బాగానే మాట్లాడి తగిన మందులు వ్రాసిచ్చి, మందులు పక్కగదిలోంచి తెప్పించి ఇచ్చాడు. మందులు కొనుక్కుని ఇంటికొచ్చాడు సుబ్బారావు.

తీరికగా కూర్చుని మందు తాగుదామనుకున్న సుబ్బారావు కాకతాళీయంగా సీసా పై వ్రాసివున్న పదాలనుచూసి నోటమాట లేక నిలుచుండిపోయాడు.

అలా సుబ్బారావు నోటమాట లేకుండా చేసిన పదాలివి.

"ఫిజీషియన్ సాంపుల్. నాట్ టు బి సోల్డ్."

* * *

ఈ బాధలన్నీ ఎందుకు, హాయిగా గవర్నమెంటులో చేరిపోతే బాగుండునన్న ఆలోచన వచ్చింది.

అక్కడ నెల తిరిగేసరికి నాలుగు రాళ్లు చేతిలోకొస్తాయి. అయితే వీళ్లు ఇదేకాకుండా ఇంకా అనేక విధాలుగ సంపాదిస్తున్నారన్న సంగతి సుబ్బారావుకు తెలియంది కాదు.

కుంటే ఆయన ప్రైవేటు డిస్పెన్సరీ కెళ్లి ముడుపు సమర్పించుకోవాలి. ఇది ఇచ్చుకోలేక జనరల్ వార్డ్ చాలనుకుంటే వాళ్ల నరకాన్ని ప్రత్యక్షంగాచూడొచ్చు. దుప్పటి మార్చాలన్నా, గది శుభ్రం చేయాలన్నా, స్ట్రెచ్చర్ తేవాలన్నా, దాన్ని తోసుకెళ్లాలన్నా ప్రతీదానికి డబ్బే.

సుబ్బారావు యాత్ర ముందుకు కొచ్చేయ సాగింది. అది అతని డైరీలో ఆఖరి వూరు.

ఆ వూర్లో డాక్టర్ మిస్. హాలం పెద్ద పేరు మోస్తున్న డాక్టరమ్మని ఆవిడ, హస్త వాసి చాలామంచిదని విని వెళ్లాడు సుబ్బారావు.

మిస్. హాలం అందమైన వాళ్లలోనే లెక్క...

ఆవిడ చేతులు తెల్లగా మెరుస్తూంటే దేనితోనైనా పోల్చాలనిపించి తెలియలేక తను కవికాకుండా డాక్టరయినందుకు తనను తానే తిట్టుకున్నాడు.

'ఏమిటి చెప్పండి' అందావిడ రిస్టువాచీ వైపు చూసుకుంటూ.

'కడుపు నెప్పి'

సుబ్బారావు అభిమానమైన జబ్బది.




భయం. అందుకని ఎప్పుడు డ్రిల్లు క్లాసన్నా బయటకు తెలియని నొప్పి కడుపునెప్పని అనేవాడు. ప్రతిమారు ఇలా తప్పించుకుంటుంటే ఆయన కనుమానమొచ్చి దగ్గరుండి ఓసారి పర్గేటివ్స్ మింగించారని తనే చెప్పి నవ్వు కుంటూంటాడు.

'ఆ ఖల్లమీద పడుకోండి'

పడుకున్నాడు సుబ్బారావు. కడుపంతా గట్టిగా నొక్కేసింది. నిజంగా కడుపు నొప్పి వచ్చేస్తుందేమోననిపించింది సుబ్బారావుకు. అయినా తొణకకుండా చిరునవ్వు మొహం మీదకు తెచ్చుకున్నాడు. అంటే తనెంత సహనవంతుడో అని అనుకోవాలని సుబ్బారావు ఉద్దేశ్యం. అతని నవ్వు అపార్థం చేసుకుని 'ఏం నవ్వులాటగా వుందా?' అని కసిరి 'సర్పయ్యా మిక్శ్చర్ పట్రా' అంది.

ఆ సర్పయ్య ఎపడో ఎర్రటిద్రవం పట్టుకొచ్చాడు. దాంట్లో తెల్లటిపొడి కలిపాడు. అది చూస్తూంటే పూర్వకాలం రాజులకు, శత్రువులకు విషప్రయోగం చేసే కథల సన్ని వేశాలన్నీ కళ్లముందు గిర్రున తిరిగేయి.

'నోరు తెరవండి'అంటూఇంకా సుబ్బారావు పూర్తిగా నోరు తెరవకముందే మందంతా ఒక్కసారి నోట్లో పోసేసింది.

ఇద్దరూ వచ్చి మళ్లీ కుర్చీలలో కూర్చున్నారు.

'ఎలా వుంది?'

'మరీ హాలాహలం' అంత తెలుగు ప్రయోగించినందుకు తర్వాత తనలో తానే ఆశ్చర్యపోయాడు.

'యూ సిల్లీ. నే నడిగింది కడుపు నొప్పి గురించి'అంటూనవ్వింది.

'పోయింది' అన్నాడు సుబ్బారావు నవ్వుతున్నప్పుడు సొట్టలుపడినబుగ్గ లనుచూస్తూ.

(44వ పేజీ చూడండి)

'అబద్ధం చెప్పకండి'

'నిజంగానే పోయింది డాక్టర్' కొంచెం కంగారుగా అన్నాడు.

'నేను నమ్మను. అసలంటూ వుంటే కదా పోవటానికి'

దొరికిపోయానని తెలిసిపోయింది సుబ్బారావుకు. క్షమాపణలు చెప్పకున్నాడు.

'ఐ లవ్ ది పేషంట్స్' అంది.

## డాక్టర్ల కథలు....

(30 వ పేజీ తరువాయి)

అయితే తనూ ఒక పేషంటే. తనను కూడా ... సుబ్బారావు గుండె ఒక్కమారు కొట్టుకోవటం ఆగినట్లుగా అనిపించి తిరిగి వేగంగా కొట్టుకో సాగింది. ఈవిడ తనను ప్రేమిస్తోందన్న మాట. ఈ యాత్ర ఇలా పరిణమిస్తున్నది. తనెంత అదృష్టవంతుడు.

'కాని మీరు పేషంటు కారు'

సుబ్బారావు ఎవరెస్టు నుంచి అమాంతం కింద పడ్డాడు.

'వెళ్తానండి' లేచి నిలబడ్డాడు నీరసంగా.

'ఎలా వెళ్ళగలరు ?'

తిరిగి మనస్సు ఆశల శిఖరాలను అధిరోహం చేస్తోంది.

'అవును. ఎలా వెళ్ళగలను ?' అన్నాడు సుబ్బారావు ఆవేశంగా ఓ అడుగు ముందుకేసి.

'ఫీజు ఇవ్వనేలేదు. ఎలా వెళ్ళిపోతానను కుంటున్నారు ? తెలిసొచ్చినా తెలియకొచ్చినా జబ్బు జబ్బే' అంది డాక్టర్ హలం గట్టిగా.

* * *

మెయిన్ రోడ్డులో ఇప్పుడు 'డాక్టర్ సుబ్బారావు' బోర్డు కనిపించటం మానేసింది. 'నా కెదురుగా ఎవరు నిలబడగలరు' అని మీసాలు మెలేసుకున్నాడు ఆ వీధిలోని ముసలి డాక్టరు. కాని ప్రస్తుతం ఆ బోర్డు ఓ పల్లెటూరిలో 'ఉచిత వైద్యశాల' అనే మరో బోర్డు కింద వేలాడుతోందని, సుబ్బారావు పేరు మెల్ల మెల్లగా దశ దిశలా వ్యాపిస్తోందని అతనికి తెలియదు.


ఆశోక
ఆంగ్లేయబోధిని

(ENGLISH - TELUGU)

పిన్నలకు, పెద్దలకు ఉపయోగకరము. అక్షరాభ్యాసము కానివారుకూడా మా ఆంగ్లేయ బోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. బాల బాలికలకు చాల సహాయపడును. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషు ఉచ్చారణ పలుకు రీతి తెలుగులో వ్రాయబడి యున్నది. దీనిలో ఇంగ్లీషుకు తెలుగులో గ్రామరు, వ్యాసములు, ఉత్తరములు వ్రాయుట సామెతలు, కథలు మున్నగు విషయములు చక్కగా సులభశైలిలో యున్నవి. సుమారు 600 పేజీలుగల పుస్తకం వెల: రు.10/-పోస్టేజీఅదనం

బాలసరస్వతీ బుక్ డిపో,

ఫోన్ : 29868 మద్రాసు—1.



దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



వరిబీజము బుడ్డలకు, అచ్చటి నరములబల హీనతచే అంగము చిన్నదై అవసర కాలములో అసంతృప్తి. మూత్రవ్యాధి ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. స్వయంగారండి.

శ్రీ బాలాజీ వైద్యశాల,

డా: దేవర, టి. బి. రోడ్, ఫోన్ : 551, తెనాలి.
బ్రాంచి: 9. డి, శివాజిస్ట్రీట్, మద్రాసు-17.



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

Bensons-2141-TEL



వాహినీవారి నూతన ప్రచురణలు

తేజోవతి
విద్యార్థి ఆంధ్రపత్రిక సీరియల్ 8.00

చెరుకూరి కమలామణి
అపరిష్కృతం ఆంధ్రప్రభ సీరియల్ 4.50

పేరాల భరత శర్మ
సింసుపా ఆంధ్రప్రభ వీక్లీ సీరియల్ 8-00

ఎస్. వివేకానంద
కథకోసం సాంఘిక నవల 5.50

కోడూరి లీలావతి దేవి
కుంకుమరేఖ) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి బహుమతి పొందిన 3.00
అనాకిరణం) పిల్లల నవలలు 4.00

దేవరకొండ చిన్నికృష్ణశర్మ
బేతాళపంచవింశతి 6-00

పై పుస్తకము లన్నియు ఓకేసారి పొందగోరువారు రూ॥33 లు M.O పంపినయెడల పోస్టేజి ఉచితం! V.P పద్ధతి లేదు!

వాహినీ పబ్లిషింగ్ హౌస్
విజయవాడ-520002
ఫోన్: 73686


## అవీ ఇవీ అన్నీ

### మణిపాల్ తెలుగు సమితి వార్షికోత్సవం

మణిపాల్‌లో తెలుగు సాంస్కృతిక సమితి ప్రథమ వార్షికోత్సవం కస్తూరిబా మెడికల్ కాలేజీలో జరుపబడింది. డాక్టరు ఎ. కృష్ణారావు అధ్యక్షులు. శ్రీ పి. వి. భట్ తొలి వార్షిక సంచిక ఆవిష్కరించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. (ఒ.వి.)

### వైణిక విద్వాంసునికి సన్మానం

ప్రముఖ వైణిక విద్వాంసులు శ్రీ కంభంపాటి అక్కాజీరావుకు ఏప్రియల్ 12 వ తేదీన విజయవాడలో పద్మశ్రీ మంగళంపల్లి బాలమురళి కృష్ణ అధ్యక్షతన సన్మానం జరిగింది. సభలో ప్రసిద్ధ విద్వాంసులు సర్వశ్రీ ఓలేటి, ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, కుమారి శ్రీరంగం గోపాలరత్నం, కుమారి వింజమూరి లక్ష్మి, శ్రీ నార్ని కేదారీశ్వరుడు గారలు ప్రసంగించారు. అనంతరం శ్రీ అక్కాజీరావు వీణపై తమ ప్రతిభను ప్రదర్శించి శ్రోతలను తన్మయులను చేశారు. (ఒ. వి.)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna